7 ☐ CCE PR/NSR & NSPR(D)/900/7848

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]

Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 48 ]

Total No. of Questions : 48 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**

**Code No. : 85-L**

# D

**CCE PR**
**UNREVISED**
**REDUCED SYLLABUS**
**NSR & NSPR**

**Question Paper Serial No. 900**

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

# Subject : SOCIAL SCIENCE

**(తెలుగు మాధ్యమ / Telugu Medium)**

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. & ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**

**(Private Repeater / NSR & NSPR)**

ದಿನಾಂಕ : 15. 04. 2023 ] [ Date : 15. 04. 2023

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

**విద్యార్థులకు సాధారణ సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 48 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

[ Turn over

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

**Tear here**

**I. ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకుని జవాబుతో పాటు దాని క్రమ అక్షరంతో పాటు సంపూర్ణ జవాబును రాయండి : 8 × 1 = 8**

1. సైన్య సహకార పద్ధతికి సంతకం చేసిన మొదటి సంస్థానం

(A) ఔద్ నవాబు

(B) జునాగఢ్ నవాబు

(C) హైదరాబాద్ నిజామ్

(D) గ్వాలియర్ సింధియా

2. గోవా భారతదేశకూటమిలో విలీనమ్మైయింది

(A) 1951

(B) 1961

(C) 1953

(D) 1963

3. భారతదేశ మొదటి మహిళా రాష్ట్రపతి

(A) ఇందిరా గాంధి

(B) ప్రతిభా సింగ్ పాటిల్

(C) సుచేతా కృపలాని

(D) ద్రౌపది ముర్ము

4. అస్పృశ్యత కులం యొక్క అత్యంత తిరస్కారమైన అభివ్యక్తి అని చెప్పినవారు

(A) మహాత్మా గాంధీజీ

(B) అంబేడ్కర్

(C) జ్యోతిభా ఫులె

(D) దయానంద సరస్వతి

5. రాజేష్ ఇరవై ఐదువేలు రూపాయలు ఖర్చుపెట్టి T.V. కొన్నాడు. అది రెండు రోజుల లోపులే పగలిపోయింది. అతని ఫిర్యాదును T.V. కంపెని నిరాకరించింది. రాజేష్ ఫిర్యాదు చేయవలసిన వినియోగదారుని వేదిక

(A) జిల్లా వినియోగదారుల వేదిక

(B) రాష్ట్ర వినియోగదారుల వేదిక

(C) జాతీయ వినియోగదారుల వేదిక

(D) తాలూకా వినియోగదారుల వేదిక

6. దేశ సరిహద్దు రోడ్లు నిర్మాణం మరియు నిర్వహణ చేయువారు

(A) నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా

(B) బార్డర్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్

(C) బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆఫ్ ఇండియా

(D) భారతదేశ సరిహద్దు రోడ్ల అభివృద్ధి మండళి

7. జాతీయాదాయాన్ని దేశంలోని మొత్తం జనాభాలో భాగిస్తే ఇలా అంటారు

(A) తలసరి సరఫరా

(B) తలసరి డిమాండ్

(C) తలసరి వినియోగం

(D) తలసరి ఆదాయం

8. కైగా ఉద్యమానికి నేతృత్వం వహించినవారు

(A) సుందరలాల్ బహుగుణ

(B) శివరామ కారంత్

(C) మేధా పాట్కర్

(D) కుసుమ సొరబ

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో జవాబులు రాయండి : 8 × 1 = 8**

9. వెల్లెస్లి సైన్య సహకార పద్ధతిని ఎందుకు ప్రవేశపెట్టాడు ?

10. భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి తక్షణ కారణేమి ?

11. మతతత్వం అనగానేమి ?

12. సామాజిక స్తరవ్యవస్థ అనగానేమి ?

13. కాల బైసాకి అనగానేమి ?

14. భారతదేశంలో మ్యాంగ్రోవ్ అడవులు ఎక్కడ కనిపిస్తాయి ?

15. జాతీయాదాయం అనగానేమి ?

16. బ్యాంకులు చేసిన తమసేవకు సేవాశుల్కంను వసూలు చేయు బ్యాంకు ఖాతా ఏది ?

**III. కింది ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యములో జవాబులు రాయండి : 18 × 2 = 36**

17. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి ?

*లేదా*

తీవ్రవాదాన్ని అరికట్టడానికి భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి ?

18. “సామాజిక స్తరవ్యవస్థను అన్నిదేశాలలో పరిశీలించడానికి వీలుకాదు.” వివరించండి.

***లేదా***

గలాటాలు (వివాదాలు) స్వరూపంను వివరించండి.

19. 1909 భారతీయ పరిషత్ చట్టం ద్వారా ఆంగ్లేయులు భారతీయులను విభజించి మరియు పాలించు నీతిని చూపించారు. సమర్థించండి.

20. భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం పరిణామాలేవి ?

21. భారతదేశానికి నీటిపారుదల వ్యవస్థ చాలా అవసరం. ఎందుకు ?

22. ఉష్ణమండల తుఫానులు చాలా విధ్వంసం సృష్టిస్తాయి. ఎందుకు ?

23. అనాభివృద్ధి దేశాల ముఖ్య లక్షణాలేవి ?

24. వినియోగదారుల సంరక్షణా చట్టం యొక్క ప్రధాన లక్షణాలేవి ?

25. దత్తుపిల్లలకు హక్కులేదు పద్ధతిని అనుసరించి వశపర్చుకొన్న ప్రాంతీయ రాజ్యాలను పేర్కొనండి.

26. మూడవ ఆంగ్లో–మైసూరు యుద్ధ పరిణామాలేవి ?

27. సాంఘిక సంస్కరణలకు డా. అనిబెసెంట్ చేసిన సేవలు ఏవి ?

28. భారతదేశంలో మానవ అభివృద్ధి సూచికలు తక్కువ ఉండటానికి కారణాలేవి ?

29. విదేశాంగనీతి దేశాభివృద్ధికి సహాయకారి. ఎలా ?

30. సంభావన రహిత మరియు సంభావన సహిత శ్రమ మధ్యగల వ్యత్యాసాలేవి ?

31. తీర ప్రాంత మైదానాల ఆర్థిక ప్రాముఖ్యతలేవి ?

32. అల్యూమినియం పరిశ్రమల కేంద్రీకరణానికి పూరకమైన అంశాలేవి ?

33. గ్రామీణాభివృద్ధియే దేశాభివృద్ధి వివరించండి.

34. వివిధ రకాల బ్యాంకు ఖాతాలను పట్టీ చేయండి.

**IV. కింది ప్రశ్నలకు ఆరు వాక్యములో జవాబులు రాయండి : 9 × 3 = 27**

35. ఆంగ్లేయులకు వ్యతిరేఖంగా పోరాడిన హలగలి బేడాల తిరుగుబాటును గురించి వివరించండి.

36. బక్సార్ యుద్ధ పరిణామాలను తెల్పండి.

37. ప్రార్థనా సమాజం ఉద్దేశాలేవి ?

*లేదా*

బ్రిటిష్ ప్రభుత్వం ముందుంచిన మితవాదుల కోరికలేవి ?

38. భారతదేశం మానవ హక్కుల ప్రతిపాదనకు ఎట్లు శ్రమిస్తున్నది ?

39. అసంఘటిత రంగాల కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను పట్టీ చేయండి.

40. మట్టికోత చాలా సమస్యలకు కారణమవుతుంది సమర్థించండి.

41. భారతీయ తూర్పు తీరమైదానాలలో వున్న ఓడరేవులను పట్టీ చేయండి.

*లేదా*

భూకంపాల ముందు జాగ్రత్త విధానాలను పట్టీ చేయండి.

42. మహిళా స్వయం సేవా సంఘాలు (గ్రూపులు) మహిళా సబలీకరణంనకు మద్ధతునిస్తున్నాయి. సమర్థించండి.

*లేదా*

గ్రామీణాభివృద్ధిలో మహిళాల పాత్ర ప్రముఖమైయింది. సమర్థించండి.

43. పారిశ్రామికరంగ లక్షణాలను తెల్పండి.

*లేదా*

బ్యాంకులు తమ వినియోగదారులకు చాలా సేవలు కల్పిస్తున్నాయి వాటిని పేర్కొనండి.

**V. కింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యములో జవాబులు రాయండి : 4 × 4 = 16**

44. భారతదేశ కూటమికి అన్ని సంస్థానాల విలీనం కంటే కాశ్మీరు విలీనం విశిష్టమైనది. ఎట్లు ?

45. ఇటీవల భారతదేశం చైనా దేశాల మధ్య సంబంధాలు చెడిపోయాయి ఎందుకు ?

46. "భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ప్రధాన పాత్ర వహిస్తున్నది." సమర్థించండి.

47. 1857 లో మొదటి స్వాతంత్ర్య సంగ్రామానికి రాజకీయ మరియు ఆర్థిక కారణాలను వివరించండి.

*లేదా*

జలియన్ వాలాబాగ్ హత్యాకాండను వివరించండి.

**VI.** 48. **భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి :** **1 + 4 = 5**

a) $82\frac{1}{2}^{o}$ తూర్పు రేఖాంశం

b) కొచ్చిన్

c) విశాఖ పట్టణం

d) కోయ్నా

***అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య 48 కు బదులుగా)***

వివిధోద్దేశ నదీలోయల పథకాల ప్రముఖ ఉద్దేశాలు తెల్పండి. **5**